# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం, తెలంగాణ

29 డిసెంబర్ 2025




## సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**ఆర్మూరు, డిసెంబర్ 28 (నినాదం):** బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి మండలంలో, మెండోరా మండలంలో అధిష్టానం పిలుపుమేరకు ఆయా మండలాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల కార్యక్రమాలకు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, ఆయా మండలాల కాంగ్రెస్ నాయకుల పార్టీలతో కలిసి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, కాంగ్రెస్ జెండాలను ఆవిష్కరించి, ఘన నివాళు లర్పించి ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ను పేరు మార్చాలని చూడడం, ఉపాధి హామీ కూలీల పొట్ట కొట్టడం కేంద్ర ప్రభుత్వం తమ నిర్ణయాన్ని మార్చుకోకపోతే, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తీవ్ర ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. ఉపాధి హామీ పేరును యధావిధిగా కొనసాగించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆయా మండలాల, గ్రామాల కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

## చిన్నగొల్లగూడెంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**దమ్మపేట, డిసెంబర్ 28(నినాదం):** కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల పరిధిలోని చిన్నగొల్లగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గుర్రం మలయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులతో కలిసి పార్టీ జెండాను ఎగరేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదల పక్షాన ఉంటుందని సామాన్యుడి కలను నెరవేర్చే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, రైతులకు కూలీలకు, మహిళలకు, యువతకు మేలు చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఆయన అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అన్నవరపు నాగేంద్ర, యాట్ల శివ, అరుమూళ్ళ పవన్, మచ్చల శివ, సోషల్ మీడియా పూచి గోపి, మచ్చల నాగరాజు, రాజిని కుమారి, పుల్లేస్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధనకై రాష్ట్రవ్యాప్త ఉద్యమం

### బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మడత



**ఇల్లందు, డిసెంబరు 28(నినాదం) :** బీసీలకు 42% రిజర్వేషన్ కల్పన లక్ష్యంగా రాష్ట్ర బీసీ జేఏసీ సంఘం ముందుకు సాగుతున్నట్లు ఆ సంఘం రాష్ట్ర కన్వీనర్ మడత వెంకట్ గౌడ్ తెలిపారు. ఆదివారం ఏక్తా భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, 42 శాతం రిజర్వేషన్ కల్పన లక్ష్యంగా ఈనెల 31న హైదరాబాద్ లో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించి ఉద్యమ కార్యచరణ ప్రకటించనున్నట్లు తెలిపారు. ఇటీవల గెలిచిన బీసీ సర్పంచులు అందరికీ జనవరిలో ఆత్మీయ సమ్మేళన సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. పాలమూరు టు పట్టణం, సబండ వర్గాల కులవృత్తుల పరికరాలతో ప్రదర్శనలు, నియోజకవర్గ ంలోని అన్ని మండల కేంద్రాల్లో పట్టణాల్లో ప్రదర్శనలు వంటావార్పు పాదయాత్రలు బస్సు యాత్ర వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బిసి జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్రస్థాయి ఉద్యమాలు అన్ని ఇల్లందు నుంచి ప్రారంభం కానున్నట్లు తెలిపారు. బీసీ జాతీయ రాష్ట్ర అధినాయకత్వం తనపై నమ్మకం నుంచి ఉద్యమ కార్యచరణకు సంబంధించిన ప్రణాళిక బాధ్యతలను తన అప్పగించడం వారికి నాపై ఉన్న నమ్మకాన్ని కి నిదర్శనం అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంతో పాటు అనేక ఉద్యమాలు పురుడుపోసుకున్న గడ్డ ఇల్లందు గడ్డ అని మరోసారి బీసీ రిజర్వేషన్ సాధన కోసం చేసి ప్రతి కార్యక్రమం కావటం విజయసంకేతానికి నిదర్శనం అన్నారు. ఇందుకోసం అన్ని వర్గాల బీసీ సంఘ నాయకులు బహుజన నాయకులు ఉద్యమంలో పాల్గొని విజయవంతం చేసి రిజర్వేషన్ల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఇది ఇలా ఉండగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే విషయంలో రాష్ట్రంలోని అఖిలపక్ష ప్రజాప్రతినిధులను నాయకులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి తీసుకువెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. అగ్రవర్ణానికి చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ సంఘాల అభివృద్ధి కోసం 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న కృతనిత్యంతో అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టగా అన్నిపక్షాలకు చెందినవారు మద్దతు ఇచ్చారని దీన్ని తెరపైకి తీసుకువచ్చి బీసీలకు న్యాయం చేయాలన్న సీఎం పట్టుదల కృషికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. దీన్ని పూర్తిస్థాయిలో సాధించాలంటే కాంగ్రెస్ అగ్ర నాయకత్వం తో పాటు రాష్ట్రంలోని అన్ని పార్టీలకు చెందిన అధినాయకులు అందర్నీ కలుపుకొని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. ఈ సమావేశంలో ఏక్తా భవన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఏటీఎంలో చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠాసభ్యుల అరెస్ట్

### వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి కవిత



**వరంగల్, డిసెంబర్ 28 (నినాదం):** వరంగల్‌లో ఏటీఎం కేంద్రాలకు కన్నం వేసి చోరీలకు పాల్పడుతున్న రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన అంతర్ రాష్ట్ర ముఠాకు చెందిన ఏడుగురు నేరస్థులను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసు కమిషనరేట్ కు చెందిన సిసిఎస్, కాజీపేట పోలీసులు సంయుక్తంగా వీరిని పట్టుకొని 5లక్షల 10వేల రూపాయల నగదు, రెండు కార్లు, ఏడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నేరానికి వినియోగించే ఐరన్ ప్లేట్లను, డూప్లికేట్ తాళం చెవులను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో ఆరిఫ్ ఖాన్, సర్ఫరాజ్, యం.ఆష్ మహ్మద్, షాపుస్ ఖాన్, షారూఖాన్, అస్లాం ఖాన్, యం. షారుఖాన్లు ఉన్నారు. పోలీసులు అరెస్ట్ చేసిన నిందితులందరూ మాల్కిడా తాలుకా, అల్వార్ జిల్లా, రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించారు. అరెస్ట్ చేసిన నిందితులందరూ ఒకే ప్రాంతానికి చెందిన వారని వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి కవిత తెలిపారు. పోలీస్ కమిషనరేట్‌లో విలేకరులతో మాట్లాడారు. వారందరికీ పరిచయం ఉండటంతో నిందితులందరూ కలిసి మద్యం సేవిస్తూ జల్సాలు చేసేవారన్నారు. వీరి సంపాదన వీరి జల్సాలకు సరిపోకపోవడంతో నిందితులు సులభంగా డబ్బు సంపాదించాలని అనుకున్నారన్నారు. ఓ పరిచయస్తుడి ద్వారా ఎస్.బి.ఐ బ్యాంక్కు సంబంధించిన ఏటీయం కేంద్రాల్లో ఏర్పాటు చేసే మిషన్లకు సంబందించి లోపాలను ఈ ముఠా సభ్యులు అధ్యానయం చేశారన్నారు. పేర్ కంపెనీ చెందిన ఏటీఎం మిషన్లో తెరుచేందుకు వీలుగా నకిలీ తాళం చెవులను తయారు చేసుకున్నారన్నారు. ఈ ముఠా ముందుగా ఆ కంపెనీ చెందిన ఏటీఎం మిషన్ ఉన్న కేంద్రాలకు వెళ్లి నిందితులు తమ వద్ద ఉన్న నకిలీ తాళంతో మిషన్ ముందు భాగంలో తెరిచి డబ్బులు బయటకు వచ్చే మార్గంలో ఏవరు గుర్తుపట్టని విధంగా ఓ ఇనుప ప్లెటును గమ్ పెట్టి అమర్చేవారన్నారు. ఈ విధంగా అమర్చడం ద్వారా బ్యాంక్ ఖాతాదారులు డబ్బు ఏటీయంలో డ్రా చేసుకునే సమయంలో ఇనుప ప్లెటు కారణంగా ఏటీయం మిషన్ రావల్సిన డబ్బు బయటకు రాకుండా మిషన్ లోపలే నిలిపోవడం జరుగుతుందన్నారు. ఏటీయం మిషన్ నుండి డబ్బు బయటికి రాకపోవడంతో బ్యాంక్ ఖాతాదారుడు మిషన్ సమస్యగా భావించి అక్కడి నుండి వెళ్ళిపోయేవారన్నారు. అదే ఏటీయం పరిసర ప్రాంతాల్లో గమనిస్తూ ఉంటూ వున్న ముఠా సభ్యులు ఖాతాదారుడు ఏటీయం కేంద్రం నుండి వెళ్ళిపోగానే ఈ ముఠా ఏటీయంలోకి వెళ్ళి తమ వద్ద ఉన్న తాళంతో తెరచి అందులో నిలిచిపోయిన డబ్బును చోరీ చేసేవారన్నారు. ఆ తరువాత ఖాతాదారుడుకి ఏటీయం సెంటర్ నుండి నగదు డ్రా చేసినట్లుగా ఫోన్కు మేసెజ్ రావడం కూడా జరుగుతుందన్నారు. ఖాతాదారులు బ్యాంకుకు ఫిర్యాదులు చేశారన్నారు. నిందితులు రాజస్థాన్ రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో చోరీలకు పాల్పడటం జరిగిందన్నారు. ఈ తరహా చోరీలపై బ్యాంక్ అధికారులకు పలు ఫిర్యాదులు రావడంతో %౦% కంపెనీకి చెందిన పాత ఏటీయం మిషన్ స్థానంలో నూతన ఏటీయంలను ఏర్పాటు చేయడం ద్వారా చెక్ పెట్టారన్నారు. ఈ ముఠా చోరీలు చేసేందుకు అవకాశాలు సన్నగిల్లడంతో ఈ తరహా ఏటీయం మిషన్లు ఉన్న ఇతర రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, పంచిమ బెంగాల్, కేరళ రాష్ట్రాల్లో మొత్తం 40 కి పైగా చోరీలకు పాల్పడ్డారన్నారు. ఇదే తరహా చోరీలు చేసేందుకు వరంగల్ ట్రై సిటీకి రెండు కార్లలో చేరుకున్న ఈ ముఠా ముందుగా నగరంలో ఆ కంపెనీ ఏటీయంమిషన్లు ఉన్న ఏటీయం కేంద్రాలు గుర్తించి గత నవంబర్ నుండి ఇప్పటి వరకు 7 ఏటీయం కేంద్రాల్లో ఈ ముఠా సభ్యులు చోరీలకు పాల్పడ్డారన్నారు. మొత్తం 12లక్షల 10వేల రూపాయల చోరీకి చేశారన్నారు. ఇందులో సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు చోరీలకు పాల్పడగా, కాజీపేట, హన్మకొండ, మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒకటి చొప్పున చోరీకి పాల్పడ్డారన్నారు. నగదు పోయిన విషయం ఖాతాదారు సంబంధిత బ్యాంకులలో పిర్యాదు. చేయగా, బ్యాంకు వారు థర్డ్ పార్టీ అయిన ఏటీఎం సెక్యూరిటీ, మెయింటెనెన్స్ చేసే సంస్థ అయిన ఫైనాన్సియల్ సాఫ్ట్ వెర్ సెక్యూరిటీస్ లిమిటెడ్ వాళ్లకు సమాచారం ఇవ్వగా.. వారు ఈ చోటీలపై పోలీసులకు ఫిర్యాదులు చేశారన్నారు. అప్రమత్తమైన పోలీసులు క్రైమ్స్ అదనపు డీసీపీ బాల స్వామి, క్రైమ్, కాజీపేట్ ఏసిపిలు సదయ్య, ప్రశాంత్ రెడ్డి అధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసులకు అందుబాటులో ఉన్న టెక్నాలజీని నిందితులను వినియోగించుకున్న పోలీసులు గుర్తించి వారిపై నిఘా పెట్టడం జరిగిందన్నారు. నిందితులు ఈ రోజు ఉదయం కాజీపేట చౌరస్తా ప్రాంతంలోని ఆ కంపనీకి చెందిన ఏటీయం కేంద్రాల్లో తిరిగి చోరీ చేసేందుకు కార్లలో వచ్చి ఎవరు లేని సమయంలో డోర్ ఓపెన్ చేసి దానికి స్టికర్ అతికించిన ఐరన్ ప్లేట్ ని బిగిస్తుండగా పోలీసులు పట్టుకున్నారన్నారు. వారిని విచారించగా నిందితులు అంగీకరించారన్నారు. పాల్పడిన చోరీలను వీళ్ళ లాగే కొంత మంది రాజస్థాన్ కు చెందిన యువత ముఠాలుగా ఏర్పడి దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఇలాంటి నేరాలు చేస్తున్నారన్నారు. ఇలాంటి నేరాలు జరుగుతున్నట్టు ఇప్పటి వరకు ఎక్కడ కూడా నేరాలు నమోదు కాలేదన్నారు. ఈ ముఠా సభ్యులను పట్టుకోవడం ప్రతిభ కనబరిచిన పోలీస్ ఉన్నతాదికారులతో పాటు సిసిఎస్ఇన్స్పెక్టర్ రాఘవేందర్, కాజీపేట్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, ఏఏఓ సల్మాన్ పాషా, కాజీపేట ఎస్.ఐలు నవీన్ కుమార్, లవణ్ కుమార్, సిసిఎస్ ఎస్.ఐ శ్రీనివాస్ రాజు, హెడ్ కానిస్టేబుళ్ళు మహేశ్వర్, శ్రీనివాస్ కానిస్టేబుళ్ళు విష్ణు, కుమారస్వామి, శ్రీధర్, హన్మంతు, వినోద్ లను వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించి రివార్డులను అందజేశారు.

# దేశాన్ని లూటీ చేస్తున్న బిజెపి

- సామాన్య జనంపై 200లక్షల కోట్ల అప్పు
- మార్చి 16, 17, 18న ఏఐకేస్ రాష్ట్ర మహాసభలు
- 150మందితో ఆహ్వాన సంఘం ఏర్పాటు
- ఏఐకెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి






**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిసెంబర్28(నినాదం) :** తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర 3వ మహాసభలు మార్చి 16 17 18 తేదీలలో కొత్తగూడెం పట్టణంలో జరపబోతున్నట్లు అఖిల భారత కిసాన్ సభ జాతీయ కమిటీ సభ్యులు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి ప్రకటించారు. ఆదివారం స్థానిక రామా టాకీస్ రోడ్డు డాక్టర్ భూపతి రావు గ్రౌండ్లో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘ సమావేశం జిల్లా అధ్యక్షుడు ఎలమంచిలి వంశీకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. బిజెపి దేశాన్ని లూటీ చేసిందని, 200 లక్షల కోట్ల అప్పు చేసిందన్నారు. ఇప్పటికి దేశానికి అన్నం పెట్టే రైతన్నను దివాలా తీపించి రోడ్డున పడేసిందని పేర్కొన్నారు. 2020 సంవత్సరంలో మూడు నల్ల చట్టాలు తీసుకొచ్చి కార్పొరేట్ శక్తులకు వ్యవసాయాన్ని అప్పజెప్పాలని చూశారని, దానికి వ్యతిరేకంగా అఖిల భారత కిసాన్ సభ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉద్యమించిన ఫలితంగా తాత్కాలికంగా ఆ చట్టాలను రద్దు చేసినప్పటికీ నేడు దొడ్డిదారిన వాటిని అమలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. విత్తన చట్టం పేరుతో దేశీయ విత్తనాలకు రైతులకు నష్టం చేసే పద్ధతిలో కార్పొరేట్లకు అనుకూలంగా బిల్లును తీసుకొస్తున్నారని దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు

### వ్యవసాయ రక్షణ కొరకు ఉద్యమాలు నిర్మిస్తాం

**- రాష్ట్ర కార్యదర్శి సాగర్**

కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న విధానాలకు వ్యతిరేకంగా రైతాంగాన్ని ఐక్యపరిచి ఉద్యమాలు నిర్మించి దేశంలో వ్యవసాయాన్ని రక్షిస్తామని రైతులకు భరోసా కల్పించే విధంగా ఉద్యమాలు రూపకల్పన చేస్తామన్నారు. నేడు రైతు కేంద్రంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉంటున్నాయని కార్పొరేట్లను ఈ రంగంలో చెప్పించడానికి ఈ విధమైన విధానాలు రూపొందిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా అన్ని రాష్ట్రాల్లో రైతాంగాన్ని సమీకరిస్తామని తెలిపారు. రాష్ట్రాలు కూడా కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. నేడు విద్యుత్ సవర్ణ చట్టం పేరుతో కొత్త విధానం తీసుకొచ్చి రైతాంగానికి పేదలకు తీవ్ర నష్టం కలిగిస్తున్నారని తెలిపారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి విబిజి రాంజీ పేరుతో కొత్త చట్టాన్ని తీసుకొచ్చి పేదలకు తీవ్ర నష్టాన్ని కోలుపుతున్నారని పేర్కొన్నారు. ఇది భారతదేశంలోని పేద ప్రజలకు భవిష్యత్తు లేకుండా చేసే ఈ విధానాలకు వ్యతిరేకంగా పేదలు కార్మికులు కర్షకులు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని, భవిష్యత్ భారతదేశం కోసం ఎటువంటి పోరాటానికైనా తెలంగాణ రైతు సంఘం పోరాడుతుందని తెలిపారు. ఇటువంటి పరిణామాల నేపథ్యంలో తెలంగాణ రైతు సంఘం మూడవ రాష్ట్ర మహాసభలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరపటం సంతోషకరమైన విషయమని అన్నారు. మహాసభల జయప్రదానికి ప్రతి ఒక్కరూ సహకరించి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం 150 మందితో ఆహ్వాన సంఘం కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఆహ్వాన సంఘానికి ఐలు రాష్ట్ర నాయకులు జలసూత్రం శివరాం ప్రసాద్ అధ్యక్షులుగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణను ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శిగా జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వంశీకృష్ణను ఆహ్వాన సంఘం కోశాధికారిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు, సిఐటియు అఖిలభారత కోశాధికారి ఎం సాయిబాబు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చా వెంకటేశ్వర్లు, బొంతు రాంబాబు, మూడు శోభన్, మాదినేని రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు అన్నవరపు కనకయ్య, కాంగ్రెస్ పార్టీ పీసీసీ సభ్యులు నాగ సీతారాములు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కొక్కిరపాటి పుల్లయ్య, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షులు కె బ్రహ్మచారి, సిఐటియు జిల్లా నాయకులు నర్సారెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బాలరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, వివిధ ప్రజాసంఘాల నాయకులు కొండపల్లి శ్రీధర్, కొండబోయిన వెంకటేశ్వర్లు, కున్సో ధర్మ, దొడ్డ లక్ష్మీనారాయణ, ఎస్సీ నబి, కూరపాటి సమ్మయ్య, హరికృష్ణ, అభిమన్యు, నాగకృష్ణ, గడ్డం స్వామి, రాంబాబు, వీర్ల రమేష్, నిమ్మల ఎంకన్న, సాంబశివరావు, చిరంజీవి, శ్రీనివాసరావు, గంగ, చిలకమ్మాడి లక్ష్మి, కిరణ్, నరేష్, బత్తుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా, రాజకీయాలకతీతంగా అభివృద్ధికి పాటుపడాలి





- బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి వెల్లడి

**ఆర్మూర్, డిసెంబర్ 28 (నినాదం) :** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం ఏరుగట్ల మండలంలోని దోంచంద గ్రామపంచాయతీ నూతన పాలకవర్గ సభ్యులకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి విచ్చేశారు. దోమ చందా గ్రామ నూతన సర్పంచ్ గా పెద్దకాపుల శ్రీనివాస్, ఉప సర్పంచ్ గా అశ్వి రెడ్డి హనుమంత్ రెడ్డి, నూతన వార్డు సభ్యులకు, గ్రామస్తులు పాటు, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి నూతన పాలకవర్గ సభ్యులకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గ సభ్యులు బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి కి ఘనంగా సన్మానించారు. బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి నూతన పాలకవర్గ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ, గ్రామ ప్రజలు పెద్దకాపు శ్రీనివాస్ పై, ఉప సర్పంచ్ అశ్వి రెడ్డి హనుమంత్ రెడ్డి పై, నూతన వార్డు సభ్యులపై ఎంతో నమ్మకముంచి దోంచంద గ్రామస్తులు గెలిపించారని, గ్రామస్తుల ఆశయాల మేరకు రాజకీయ, పార్టీలకతీతంగా నూతన పాలకవర్గ సభ్యులు గ్రామ అభివృద్ధికి పాటు పాడాలన్నారు. ఎన్నికల్లోనే రాజకీయాలు, పార్టీలు, గెలిచిన తర్వాత ప్రజలకు అభివృద్ధి చేస్తూ, అన్ని వర్గాల ప్రజల ఆధార అభిమానాలు పొందుతూ, అభివృద్ధి పరుస్తే మళ్లీ గ్రామస్తులు మళ్లీ మిమ్మల్ని గెలిపిస్తారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నూతన పాలకవర్గ సభ్యులకు బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేసి, నూతన పాలకవర్గ సభ్యులను గెలిపించిన గ్రామస్తులకు సైతం అభినందనలు ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.


## ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా భాషబోయిన భాస్కర్



**కోదాడ/నినాదం:** కోదాడ మండలం ఎర్రవరం గ్రామానికి చెందిన భాషబోయిన భాస్కరరావు ను ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం హైదరాబాదులో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్ చేతుల మీదుగా నియామక పత్రము అందజేసారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ముదిరాజులను ఒక తాటిపై తీసుకొని వచ్చి సంఘం బలోపేతం చేస్తానన్నారు. ముదిరాజులను బిసి-డి నుంచి ఏలోకి మార్చుటకు ఉద్యమిస్తానని తెలిపారు.

## సురక్ష - తమ్మిశెట్టి హాస్పిటల్స్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం విజయవంతం





**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 28 (నినాదం) :** ఖమ్మం సురక్ష హాస్పిటల్, వైరా త మ్మిశెట్టి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం చిన్న గోపతి గ్రామంలో ఆదివారం మెగా హెల్త్ క్యాంప్‌ను విజయవం తంగా నిర్వ హించారు. ఈ శిబిరం లో గ్రామానికి చెందిన పేద ప్రజలు మొత్తం 215 మంది వైద్య పరీక్షలు చేయించు కోగా, అవసరమైన వా రికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురక్ష హాస్పిటల్ డైరె క్టర్, ఎం.డి జనరల్ ఫిజీషియన్ డా క్టర్ రుద్ర గౌతమ్ నరేష్, తమ్మిశెట్టి హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ తమ్మిశెట్టి మహేశ్వరరావులు మాట్లాడుతూ.. పేద ప్రజలకు నా ణ్యమైన వైద్య సేవలు అందించడ మే తమ ప్రధాన లక్ష్యమని, భవి ష్యత్తులో కూడా ఇ లాంటి సేవా కార్యక్రమాలు కొనసా గిస్తామని తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరంలో న్యూరో సర్జన్ డాక్టర్ రామకృష్ణా రెడ్డి, డాక్టర్ అప్పిరెడ్డి, డాక్టర్ త్రిశాలి వైద్య సేవలు అందించా రు. ఈ కా ర్యక్రమంలో గ్రామ సర్పం చ్ సవల నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ తమ్మి శెట్టి విజయలక్ష్మి, మా జీ జడ్పిటిసి సభ్యులు దొండపాటి రమేష్, రైతు సంఘం జిల్లా కార్య దర్శి తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, మం డల అధ్యక్షుడు దేరంగుల లక్ష్మ య్య, సామాజిక కార్యకర్త దునుకు వేలాద్రి, మాజీ సర్పంచ్ పొట్లపల్లి శ్రీనివాసరావు, పొట్లపల్లి వెంకటే శ్వర్లు సురక్ష హాస్పిటల్, తమ్మిశెట్టి హాస్పిటల్ సిబ్బంది వెంకటేష్, తేజ, సందీప్, చందు, ఉమా, మమత, రేష్మ, రజి ని, తమ్మిశెట్టి ఉపేందర్, గొడ్డుగర్ల శ్రీను తదితరులుపాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఈ ఆరోగ్య శిబిరాన్ని సద్వి నియోగం చేసుకొనిని ర్వాహకు లకు కృతజ్ఞతలు తెలిపారు..

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 29 డిసెంబర్ 2025


## రాజ్యాధికారం లక్ష్యంగా బీసీ-ఎస్సీ-ఎస్టీ జాక్

- జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక
- జిల్లా కన్వీనర్‌గా ములకలపల్లి సంగమేశ్వరరావు
- కో-కన్వీనర్లుగా ఏడుగురు ఎంపిక



**ఖమ్మం, డిసెంబర్ 28 (నినాదం):**

సమాజంలో 90 శాతం జనాభా కలిగిన బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రాజ్యాధికారం సాధించడమే ప్రధాన లక్ష్యంగా బీసీ-ఎస్సీ-ఎస్టీ జాక్ జిల్లా కమిటీ పనిచేస్తుందని నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన జిల్లా కన్వీనర్ ములకలపల్లి సంగమేశ్వరరావు తెలిపారు. ఖమ్మం నగరంలోని పూలే-అంబేద్కర్ మీటింగ్ హాల్‌లో ఆదివారం జిల్లా స్థాయి బీసీ%-ఎస్సీ-ఎస్టీ జాక్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కన్వీనర్ ములకలపల్లి సంగమేశ్వరరావు అధ్యక్షత వహించారు. సమావేశంలో జిల్లా కమిటీతో పాటు మండల కమిటీల విస్తరణపై విస్తృతంగా చర్చించి, ఏకాభిప్రాయంతో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గత డిసెంబర్ 23న డాక్టర్ విషారదన్ మహారాజు ఆధ్వర్యంలో ఎంపికైన జిల్లా కమిటీని ఈ సమావేశంలో అధికారికంగా ఏకగ్రీవంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఇప్పటివరకు రాజకీయంగా నిర్లక్ష్యానికి గురవుతున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. సామాజిక న్యాయం, సమానత్వం, రాజకీయ ప్రాతినిధ్యం కోసం జాక్ వేదికగా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.

ఏకగ్రీవంగా ఎన్నికైన జిల్లా కమిటీ వివరాలు

జిల్లా కన్వీనర్ :ములకలపల్లి సంగమేశ్వరరావు, కో-కన్వీనర్లు

యలమందల జగదీష్, బానోతు బద్రునాయక్

కొర్లపాటి రాఘవులు,దావ ముత్యాలరావు

జక్కుల రాజేష్, కటకం వెంకటలక్ష్మి

జిల్లా కమిటీ సభ్యులు : లింగన్నబోయిన లక్ష్మణ్, రావుల హనుమంతరావు, బండి నాగేశ్వరావు, నాసబోయిన నరేష్, కంది రమేష్, ఆంతోని సురేష్, కర్నే రామారావు, ఆకారపు కోటేశ్వరావు, వాసం సైదులు, ఇనప అనిల్ కుమార్, మేడి బసవయ్య, బత్తుల వీరబాబు, నర్ల శేషయ్య ముదిరాజ్, ధారా వెంకయ్య, పీఆర్ దేవి, ఆర్కే నాయుడు, అనిక నాగేశ్వరరావు యాదవ్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి మండలంలో బీసీ-ఎస్సీ-ఎస్టీ జాక్ కమిటీలను బలోపేతం చేసి, ప్రజా సమస్యలపై నిరంతర ఉద్యమం చేపడతామని తెలిపారు.

## గురువులపై గురుతర బాధ్యత ఉంది

### -అర్బన్ ఎమ్మెల్యే శ్రీ ధన్‌పాల్ సూర్యనారాయణ



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 28 (నినాదం) :** స్టేట్ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమని, దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుందని, ఆ భవిష్యత్తు నిర్మాణానికి గురువులే పునాది అని పేర్కొన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులపై గొప్ప బాధ్యత ఉందని తెలిపారు. విద్యార్థుల ప్రవర్తన, నైతిక విలువలు, క్రమశిక్షణలను కూడా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని, పిల్లలను మంచి పౌరులుగా తయారు చేయడమే ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చీమల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి ఏ.ఎస్. ధర్మేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బెల్లాల్ శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు మహేశ్వర్, యాదగిరి, సాయి తేజ, కృష్ణ విజయ సారధి, రత్నాకర్, సురేష్ కుమార్, గోలి ప్రకాష్, శ్రీనివాస్ కిషన్, గణేష్ భూపతి రాజు, అబ్బాయా, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపురంలో

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**కోదాడ/అనంతగిరి (నినాదం):**

అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ 141 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు గాదె వెంకన్న ఆధ్వర్యంలో గ్రామంలోని వారి ఇంటి వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి పంపిణీ చేసి నాయకులకు, కార్యకర్తలకు ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు . అనంతరం బాణాసంచా కాల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కనగాల వీరయ్య, మండల ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరరావు మాట్లాడుతూ..... పార్టీ ఆవిర్భవించిన నాటి నుంచి నేటి వరకు దేశంలో ఎక్కడైనా అభివృద్ధి జరిగిందంటే ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైంది అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామంలో గ్రామ యూత్ అధ్యక్షులు కాసాని వెంకటేష్, జెర్రిపోతుల నాగేశ్వరరావు, పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## శుభకార్యాలకు హాజరైన మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 28 (నినాదం)** వనపర్తి పట్టణంలోని నందిహిల్స్ కు చెందిన మాజీ మంత్రి బంధువు కలోరమప్రభాకర్ కూతురు హిమబిందు, ప్రుధ్విరాజ్ ల నూతన గృహ ప్రవేశానికి మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై కుటుంబ సభ్యులకు శు భాకాంక్షలుతెలిపారు.ఖిల్లా ఘనపూర్ మండలం కమాలోద్దిన్ పూర్ గ్రామానికి చెందిన పూలబాలస్వామి దంపతుల కుమార్తె పుట్టు చీర ఫంక్షన్ కు నిరంజన్ రెడ్డి హాజరైచిన్నారిని ఆశీర్వదించారు.మాజీ మంత్రి వెంట మాజీ మార్కెట్ చైర్మన్‌లక్ష్మారెడ్డి, జయకర్ రెడ్డి, శ్రీనివాసపూర్ నరసింహ, మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి, స్టార్ రైమ్, జోహార్ హుస్సేన్, చిట్యాల రాము, నరసింహులుగౌడ్, బాలయ్య, వెంకటయ్య, యాదయ్య గౌడ్, గొల్ల కాదర్, రామకృష్ణ, కమలయ్యతదితరులు పాల్గొన్నారు

## జాతీయ స్థాయి అథ్లెటిక్ పోటీలకు మహిళా ఎంపిక

**-రాజస్థాన్ అజ్మీర్ పటేల్ స్టేడియంలో పోటీలులి**

**-అభినంధించిన రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్**



**యైటింక్లయిన్ కాలనీ, డిసెంబర్ 28,(నినాదం):** జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు సింగరేణి కార్మికుని సతీమణి ఎంపిక య్యారు. ఇటీవల మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన 12వ రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్ పోటీలలో 50o మహిళ విభాగంలో 200మీటర్లు, 400 మీటర్ల పరుగు పందెం పోటీలలో యైటింక్లయిన్ కాలనీకి చెందిన కాంటేవాడ రాధ మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకాలు సాధించారు. సింగరేణి ఆర్జీ-3 ఓసీపి-1 గని ఉద్యోగి కాంటేవాడ బుగ్గాజీ మొదటి నుండి క్రీడాకారుడు అయినందున భార్య రాధను సైతం ప్రోత్సహించగా గత 3సంవత్సరాలుగా అథ్లెటిక్స్ లో రాణిస్తున్నారు. జనవరి 30 నుండి రాజస్థాన్ రాష్ట్రం అజ్మీర్ లోని పటేల్ స్టేడియంలో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గజవెల్లి పురుషోత్తం, కల్లెం మహేందర్ రెడ్డి తెలిపారు.రాష్ట్ర స్థాయి పోటీలలో బంగారు పతాకం, ప్రశంస పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి, కోశాధికారి ఆర్.ప్రభుకుమార్, డి. లక్ష్మి సమక్షంలో మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోషియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ శ్రీధర్ చాట్ల అందజేశారు. ఒక గ ృహిణిగా ఉంటూ, జాతీయస్థాయి అథ్లెటిక్ గా రాణిస్తున్నందుకు రాధ, ఆమెను ప్రోత్సహించి, మంచి తర్ఫీధునిచ్చే తన గురువుగా ఉన్న తన భర్త బుగ్గాజీలకు ప్రత్యేక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

## రైతులకు నాణ్యమైన ఎరువులు అందించాలి



**కోదాడ/నినాదం:** పట్టణంలో కోదాడ ఆగ్రోస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావు క్యాలెండర్ను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా, అసోసియేషన్ ఐక్యతకు క్యాలెండర్ ప్రతీక అని, ప్రైవేట్ ఉద్యోగుల ఐక్యత అవసరమని వారు తెలిపారు. రైతులకు నాణ్యమైన పురుగు మందులు అందించడంలో ఉద్యోగులు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో అసోసీయేషన్ అధ్యక్షులు శ్రీనివాసుల నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శి షేక్ మక్బుల్ పాషా, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## విలాసాగర్ లో ప్రారంభమైన వారసంత





**-గ్రామస్తుల సౌకర్యం కోసమే ఏర్పాటు**

**-గ్రామ సర్పంచ్ గరిగంటి శ్రీధర్**

**జమ్మికుంట, డిసెంబర్ 28 (నినాదం) :** జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామంలో వారసంత ఏర్పాటు చేయడం జరిగిందని సర్పంచ్ గరిగంటి శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ ప్రజల సౌకర్యార్థం కోసం ప్రతి ఆదివారం సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 9 గంటల వరకు వారసంత నిర్వహించ బడుతుందని ఆయన తెలిపారు. గ్రామంలోని నడి బొడ్డు లో గల దొరవారి గడ్డమీద వారసంత ఏర్పాటు చేయడం జరిగిందని ఇక్కడ కూరగాయలు చాపలు అల్లం వెల్లుల్లి మసాలాలు లభిస్తాయని నాణ్యమైన సరుకులు వ్యాపారులు తీసుకొచ్చి ఇక్కడ అమ్ముతారని గ్రామస్తులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రీధర్ సూచించారు. గ్రామస్తులకు కూరగాయలు కావాలంటే జమ్మికుంటకు వెళ్లాల్సి వస్తుందని ఇలా వారసంతా ఏర్పాటు చేయడం వల్ల స్థానికులకు ఇబ్బంది లేకుండా నాణ్యమైన కూరగాయలు అందుబాటులో ఉంటాయని అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఆవాస విద్యాలయంలో వ్యాసుడి విగ్రహ ప్రతిష్ట



**జమ్మికుంట, డిసెంబర్ 28 (నినాదం) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కేశవపురం శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయంలో పుష్యమాసం శుక్లపక్షం సప్తమి నాడు ఆదివారం వ్యాసభగవానుని విగ్రహ ప్రాణ ప్రతిష్ట చేశారు. సరస్వతి మాత మందిరముకు కొత్తగా రూపురేఖలు దిద్దారు. ఈ మహోత్తరమైన కార్యక్రమంలో పాఠశాల సమితి అధ్యక్షుడు చిట్టి రెడ్డి శ్రీనివాసరెడ్డి ,వారి కుటుంబ సభ్యులువిగ్రహ ప్రాణప్రతిష్ఠ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తర్వాత హోమంలో పాల్గొన్నారు . అలాగే ఈ కార్యక్రమంలో పాఠశాల సమితి సభ్యులు, ప్రబంధకారిణి సభ్యులు పలువురు పెద్దలు, ఆచార్యులు, మాతాజీలు పాల్గొన్నారు.విద్యార్థి నులువిద్యార్థులు కూడా చాలా చక్కగా భజన చేశారు.ఈ కార్యక్రమాన్ని పురోహితులు ఖపర్తన్ విజయవంతంగా నిర్వహించారు.

## పొట్టేల్ సినిమా దర్శకునికి సన్మానం



**నిర్మల్ ప్రతినిధి, డిసెంబరు 28. (నినాదం) :** పొట్టేల్ సినిమాకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక గద్దర్ అవార్డు రావడం చాలా సంతోషకరమైన విషయమని నిర్మల్ జిల్లా టీవీ చలనచిత్ర సంఘం నాయకులు అడిచర్ల రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందరరేగా వారు నిర్మల్ ప్రెస్ క్లబ్ లో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నిర్మల్ కు చెందిన బిసి ముద్దుబిడ్డ పొటేల్ సినిమా దర్శక, రచయిత మోత్కూరి సాహిత్ గౌడ్ ప్రతిభ ను గుర్తించి, అభినందనలు తెలియజేస్తూన్నామని, ఈ సందరరేగా మంగళవారం రోజు నిర్మల్ లోని పెన్షనర్ల సంఘ భవనంలో జిల్లా టీవీ చలనచిత్ర కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఆయనకు మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, ప్రముఖ డాక్టర్లు, విద్యావేత్తలు, పారిశ్రామికవేత్తల సమక్షంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి పాత్రికేయులు, కళాకారులు, మేధావులు ఔత్సాయికులు హాజరుకావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాకారులు బొందిడి పురుషోత్తమరావు, వెలుమల ప్రభాకర్, కోటగిరి నరసయ్య, డాక్టర్ కత్తి కిరణ్, చెట్ పల్లీ కమలాకర్, చంటి మౌర్య, గర్దాస్ నరేందర్ తదితరులు పాల్గొననున్నారు.

## పాత్రికేయుల రిలే నిరాహార దీక్ష 6 వ రోజుకు చేరిక



**నిర్మల్ ప్రతినిధి, డిసెంబరు 28.(నినాదం):** నిర్మల్ ఆర్డీవో కార్యాలయం ముందు నిర్మల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారం నాటికి 6వ రోజుకు చేరుకున్నాయి. ఈ రిలే నిరాహార దీక్షలకు లన్స్ క్లబ్ బాధ్యులు,నిర్మల్ కంటి వైద్య నిపుణులు డాక్టర్ రవికుమార్, ఎల్ఐసి డెవలప్మెంట్ అధికారి గంగారెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు సిద్దార్థ్ నాయక్, మామడ మండలం పాత్రికేయులు, బిసి కుల వృత్తుల సంఘం రాజుల దేవి శ్రీనివాస్, నిర్మల్ జిల్లా బ్రాహ్మణ సంఘం సేవా సమితి గుణవంతురావ్ జోషి, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం పీజీ రెడ్డి, నిర్మల్ జిల్లా జూనియర్ లెక్చరర్ల సంఘం నాయకులు, ప్రముఖ రచయిత తుమ్మల దేవరావులు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలను ప్రభుత్వం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గత ఎన్నో సంవత్సరాల నుండి పాత్రికేయ రంగంలో వారు పనిచేస్తున్నప్పటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి సంక్షేమ పథకాలను, ఇళ్ల స్థలాలను, ఇళ్లను నిర్మించి ఇవ్వకపోవడం చాలా దారుణమని అన్నారు.

## నామినేటెడ్ వల్ల రైతులకు సహకారం అంతంత మాత్రమే

### సొసైటీ ఎన్నికలపై ప్రభుత్వం పునరాలోచన చేయాలి


**జమ్మికుంట, డిసెంబర్ 28 (నినాదం):** .ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు నామినేటెడ్ పాలక వర్గాలు వస్తే రైతులకు సహకారం అంతంత మాత్రమే ఉంటుందని వీణవంక మండలం బొంతుపల్లి సర్పంచ్,మాజీ ఉప సర్పంచ్ లు, వీణవంక పీఏసీ ఎస్ సభ్యులైన, బావు సంపత్, చదువు జితేందర్ రెడ్డి, నరహరి మల్లారెడ్డి అన్నారు.మార్కెట్ కమిటీల వలె పీఏ సీఎస్ లకు సైతం చైర్మన్ వైస్ చైర్మన్, డైరెక్టర్ లను నామినేటెడ్ చేస్తారని గత వారం రోజులుగా వార్తలు వస్తున్నాయని, అలా ఐతే జవాబు దారుతనం ఉండదని మల్లారెడ్డి అన్నారు.ఈ ఎన్నికలు పార్టీ రహిత గుర్తులతో జరిగే విషయం విధితమే అన్నారు.పాలక వర్గాలు నాంనేటే చేయడం వలన సహకార సంఘాల్లో తప్పులు, అక్రమాలు జరిగితే బయటకు చెప్పేవారు ఉండరని, అందులో అధికార పార్టీ వారే ఉండడం వలన పనిచేసే ఉగ్యోగులు సతమతం అవుతారని అన్నారు. సంఘ సభ్యులచే డైరెక్టర్లను ఏన్ను కోబడితే,వారికి నచ్చిన వారిని ఎన్నుకుంటారని, నామనేటెడ్ ఐతే అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీకి సేవచేసే వారికి పదవులిస్తారని ఇక్కడ కావలిసింది పార్టీకి సేవ చేసే వారు కాదు, రైతులకు సేవచేసే వారు కావాలన్నారు.అందరు అధికార పార్టీ వారైతే జవాబుదారి తనం కొరవడుతుందని,అందువల్ల ప్రభుత్వం పునరాలోచన చేయాలని బావు సంపత్, జితేందర్ రెడ్డి అన్నారు.

## 29వ తేదీ నుండి ప్రజావాణి యధాతధం



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 28 (నినాదం)** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు- 2025 తరువాత గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులు, ప్రమాణ స్వీకారం కార్యక్రమం ముగించుకుని ఈ నెల 29వ తేదీ నుండి జిల్లా కేంద్రంలోని సమీక ృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో ప్రజావాణి కార్యక్రమం యధాతధంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి తమ సమస్యల పరిష్కారం కొరకు దరఖాస్తులు సమర్పించవచ్చని తెలిపారు.

## నిర్మల్ నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన పత్తిపాక సాయికిరణ్ ఐపీఎస్




**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్.28.(నినాదం):** నిర్మల్ జిల్లా నూతన ఏఎస్పీ గా పత్తిపాక సాయికిరణ్ 25.12.2025 రోజున అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాల యంలో అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పోలీసు సిబ్బందితో సమావేశం నిర్వహించిన నూతన ఏఎస్పీ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించడమే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు.

## ప్రజావాణి యధావిధిగా కొనసాగింపు


### -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 28.(నినాదం):** నేటి నుండి (29 వ తేదీ) నుంచి ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున ఇన్ని రోజులు వాయిదా పడిన ప్రజావాణి కార్యక్రమం సోమవారం నుంచి తిరిగి ప్రారంభమవుతుందని అన్నారు. ప్రజలు ఎవరైనా తమ సమస్యల గురించి దరఖాస్తులు ఇవ్వదలుచుకుంటే, ఈ విషయాన్ని గమనించి, కలెక్టరేట్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి హాజరై నేరుగా తమ సమస్యలపై ఫిర్యాదులను సమర్పించవ చ్చునని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## కల్వర్ట్ సమస్య పరిష్కారం..ఎమ్మెల్యే ఆదేశాలతో పనులు పూర్తి





**గోదావరిఖని, డిసెంబర్ 28,(నినాదం):** రామగుండం కార్పొరేషన్ 41వ డివిజన్ పరిధిలోని నవోదయ కాలనీ బోర్డు పక్కన ఉన్న కల్వర్ట్ శిథిలావస్థలో ఉండడంతో వర్ష సమయంలో వ్యర్థ జలాలు ఇళ్లలోకి చేరి ప్రజలు తీవ్ర ఇ బ్బ ం ద ు ల ు ఎదుర్కొన్నారు. ఈ విషయాన్ని స్థానిక నాయకులు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ద ృష్టికి తీసుకువెళ్లగా, ఆయన వెంటనే సంబంధిత అధికారులను ఆదేశించడంతో పనులు ప్రారంభమై పూర్తి చేయబడ్డాయి.ఈ సందరరేగా 41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మెంటం ఉదయ్ రాజ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించకుండా, వాటి పరిష్కారమే తమ లక్ష్యమని తెలిపారు. డివిజన్ పరిధిలో మరిన్ని సమస్యలు ఉన్నప్ప టికీ తమకు తెలియజేయాలని ఆయన ప్రజలను కోరారు. స్థానిక బస్తీ పెద్దలు సమస్య పరిష్కారం పట్ల క ృతజ్ఞతలు తెలిపారు.

## మారుమూలలలో సోసైటీ సేవలు విస్తరించటమే లక్ష్యం..!

**పాలేరు డిసెంబర్ 28 ( నినాదం):** భక్తరామదాసు సర్వీస్ సోసైటీ సేవలు మారుమూలలో కూడ విస్తరించటమే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు సోసైటీ అధ్యక్షుడు పచ్చా తిరపయ్య పేర్కొన్నారు. నేలకొండపల్లి మండల కేంద్రంలోని వాసవి భవన్ లో భక్తరామదాసు,సర్వీస్ సోసైటీ సమావేశం ఆదివారం నిర్వహించారు. తొలుత నూతన కమిటి ని ఎన్నుకున్నారు. సోసైటీ అధ్యక్షుడు గా పచ్చా తిరపయ్య,కార్యదర్శి గా గెల్లా వెంకటరమణ గుప్తా, కోశాధికారిగా దండా రవింద్రబాబు లతో పాటు ఈసీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కమిటి ప్రమాణాస్వీకారం చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడారు.సోసైటీ ని బలోపేతం చేసేందుకు సేవా కార్యక్రమాలు మరిన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. రైతులకు వ్యవసాయ అవగాహన సదస్సులు, ప్రజలకు ఉచిత వైద్య శిభిరాలు,నిర్వహించనున్నట్లు తెలిపారు.సంఘం ప్రతినిధులు గెలా జగన్ మోహన్ రావు,ఖాసింసాహెబ్ వెల్లంపల్లి శ్రీనివాస రావు, వి.భాస్కరావు,యలమద్ది లెనిన్, పాలడుగు పూర్ణచందర్ ప్రసాద్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.